క్లుప్తంగా

డిస్కం సిబ్బందితో ఏడీ సమీక్ష

పెద్దతిప్పసముద్రం : మండలంలోని విద్యుత్ లైన్‌మన్లతో డిస్కం ఏడీ రుక్మేంద్రబాబు మంగళవారం స్థానిక సబ్ స్టేషన్‌లో సమీక్షించారు. రైతులకు ఇబ్బంది లేకుండా వ్యవసాయానికి అందించే 9 గంటల విద్యుత్‌ను సక్రమంగా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ సకాలంలో బిల్లులు వసూలయ్యేలా చూడాలన్నారు. మండలంలో కొత్తగా మంజూరైన సబ్ స్టేషన్ల నిర్మాణాలకు స్థల పరిశీలన పూర్తి చేసి టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఆయన వెంట ఏఈ ఉత్తన్న ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

బి.కొత్తకోట : మండలంలోని ఉలవలవారిపల్లెలో మంగళవారం చలివేంద్రాన్ని జెడ్పీటీసీ సభ్యులు ఎం.రామచంద్ర ప్రారంభించారు. బి.కొత్తకోట–మదనపల్లె మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికుల సౌకర్యార్థం సొంత ఖర్చుతో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, బయ్యప్పగారిపల్లె సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



మదుమూరులో 104 ఫ్యామిలీ డాక్టర్ సిబ్బందితో డాక్టర్ లక్ష్మీ

పెద్దతిప్పసముద్రం : మండలంలోని మదుమూరు సచివాలయ పరిధిలోని 104 ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీసందర్శించారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, గర్భిణులకు అందించాల్సిన వైద్య సేవలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. వైద్య సేవలపై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న టీకాల కార్యక్రమం, గర్భిణులకు ఐరన్ మాత్రల పంపిణీపై డాక్టర్ అభిలాష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

మదనపల్లె సిటీ : మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థులు రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రోడ్డు దాటుతున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. కాలం కంటే ప్రాణం విలువైనదన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ జ్యోతి, రెడ్‌క్రాస్ అధికారి గురుమూర్తి, అధ్యాపకులు విష్ణుప్రియ, ఖాజావల్లి, మోహన్‌బాబు, వెంకటశివ, భవానీ, వనజ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి నివేదికలు సిద్ధం చేయాలి



మాట్లాడుతున్న నారాయణరెడ్డి

తంబళ్లపల్లె: మండలస్థాయి అధికారులు వారి శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధిపై ప్రగతి నివేదికలు సిద్ధం చేసుకోవాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీడీఓ ఆనంద్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న మండలస్థాయి సమావేశానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి హాజరవుతారన్నారు. సమావేశంలో ప్రతిశాఖ అధికారి జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు చినరెడ్డి, ఆర్‌బికె చైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి, మల్లయ్యకొండ చైర్మన్ మల్లిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఏపీయం గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

మదనపల్లె : కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుని ఫీజుల దోపిడీ, ముందస్తు అక్రమ అడ్మిషన్లను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తుమ్మల లవకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో మాట్లాడుతూ నారాయణ, చైతన్య ప్రవేటు విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్ల పేరుతో లక్షలాది రూపాయలను దోచుకుంటున్నారన్నారు. అనేక రకాల స్కూల్ ఫీజుల భారాన్ని విద్యార్థుల తల్లిదండ్రులపై మోపి దండుకుంటున్నారన్నారు. అనుమతి లేని ప్రవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనాకార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు వినయ్‌కుమార్, ఓబులేషు, వైశాలి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే



జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్డీఓ మురళి



పీలేరులో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు



బి.కొత్తకోటలో నివాళులు అర్పిస్తున్న ఉద్యోగులు

ఘనంగా పూలే జయంతి

మదనపల్లె : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆర్డీఓ ఎం.ఎస్.మురళి అన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సబ్ కలెక్టరేట్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఆర్డీఓ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలహీనవర్గాలకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. వెనుకబడిన బడుగు, బలహీనవర్గాలు ఈ అవకాశాలను అందిపుచ్చుకుని విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో మరింతగా ఎదగడమే పూలేకు నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. పూలే జీవితాన్ని అధ్యయనం చేసి ఆచరిస్తే భారత దేశం సర్వతోముఖాభివృద్ధిని సాధించగలదని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీఎం.శివప్రసాద్ స్పష్టం చేశారు. బహుజన్‌సమాజ్‌పార్టీ(బీఎస్పీ) ఆధ్వర్యంలో పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించిన గొప్ప ఆచరణవాది అని బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెలగౌతమ్‌కుమార్ అన్నారు. మాలమహానాడు కార్యాలయంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలాసుదర్శనం, రాయలసీమ కార్యదర్శి యమలాచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గుండామనోహర్ ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు. జ్యోతిరావు పూలే విగ్రహాన్ని మదనపల్లెలో ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ కోరారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

పీలేరు రూరల్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్కెట్ యార్డు వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి, సామాజిక చైతన్యం తీసుకురావడానికి పూలే విప్లవ కెరటంలా ఎగిసారని కొనియాడారు. నేటి తరం నాయకులు పూలే విధానాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. బహుజన సంక్షేమ సంఘం, మాలమహానాడు, వివిధ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జ్యోతీరావుపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కడప గిరిధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మహితా ఆనంద్, నాయకులు హుమయూన్, హరిత, ఉదయ్ కుమార్, పెద్దోడు, కాలనీ చిన్న, మునీర్, రాజేశ్వరి, వివిధ సంఘాల నాయకులు భలరాం, దరణి కుమార్ పాల్గొన్నారు.

పూలే సేవలు మరువలేని

కేవీపల్లె : మండలంలోని కేవీపల్లె ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు ముల్లంగి చంద్రయ్య మాట్లాడుతూ ఆధునిక దార్శినికుడు, స్త్రీ విద్య పితామహుడైన జ్యోతిరావుపూలే సేవలు మరువులేనివన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ లోకేష్, వివిధ సంఘాల నాయకులు రెడ్డెప్ప, శేషాద్రి, విశ్వనాథ, చిన్నప్ప, తాతయ్య, బాబు, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో..

వాల్మీకిపురం : సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మాలమహానాడు ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేవీవీ అధ్యక్షుడు ప్రభుచరణ్, ప్రిన్సిపల్ మెహరున్నీసా బీబి, ఉపాధ్యాయులు వినయ, గౌతమి, దివ్య, దీపిక, కల్పన, లక్ష్మిదేవి, రామాంజులమ్మ, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు శివయ్య పాల్గొన్నారు.

ఘనంగా పూలే జయంతి

పెద్దతిప్పసముద్రం : స్థానిక బస్టాండ్‌లో మంగళవారం మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి చిత్ర పటానికి స్థానికులు శివానంద, వెంకట్రమణ, ఆదినారాయణ, వినోద్, సుబ్రమణ్యం, శివయ్య, రెడ్డెప్ప, రాఘవలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

బి.కొత్తకోటలో..

బి.కొత్తకోట : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శంకరయ్య, ఎంఈవో రెడ్డిశేఖర్ మాట్లాడుతూ బడుగు, బలహినవర్గాల్లో విద్యతోనే చైతన్యం సాధ్యమని పూలే గుర్తించారని అన్నారు. కార్యక్రమంలో ఏఓ థామస్‌రాజ్, మాజీ ఉపసర్పంచు మాలిక్, మహేష్ నక్కా, సంకుసబ్జి, బాస్ నాయకులు సచిన్, పవన్ రాయల్, దినేష్, ఉబేదుల్లా పాల్గొన్నారు.

ఈద్గా నిర్మాణాలు పరిశీలన

కలికిరి : కలికిరి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఈద్గా నిర్మాణాలను ఎంపీడీఓ గంగయ్య సోమవారం తనిఖీ చేశారు. ఎంపీ పీవీ మిథున్ రెడ్డి కేటాయించిన ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.5 లక్షలతో కలికిరి పట్టణ ముస్లింల సౌకర్యార్థం నూతన ఈద్గా నిర్మిస్తున్నారు. పనులను ఎంపీడీఓ పరిశీలించి నాణ్యతలో రాజీలేకుండా నిర్మించాలని సూచించారు. మైనార్టీ నాయకుడు బావాజీ పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో పాలేటి గంగమ్మ

కురబలకోట : మండలంలోని తెట్టు పాలేటి గంగమ్మ జాతరలో భాగంగా మంగళవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. వందలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి చాందినీ బండ్లు వచ్చాయి. అట్టహాసంగా మెరువన సాగింది. బుధవారం పగలు తిరునాల, కళ్లిపాటు కార్యక్రమం జరుగుతుందన్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ఈ జాతర జరిగింది.

విద్యార్థుల ప్రతిభ

మదనపల్లె సిటీ: రాయచోటి సాయి ఇన్స్టిట్యూట్ అండ్ టెక్నాలజీలో జరిగిన వన్డే నేషనల్ లెవల్ టెక్నికల్స సింపోజియంలో మదనపల్లె ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులు అమృత, అంజుమ్ రెహబార్, శృతి, వైష్ణవి, సమీర్‌లు వివిధ సబ్జెక్టులలో బహుమతులు సాధించారు. వీరిని మంగళవారం కాలేజీలో డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి, ప్రెసిడెంట్ నాగమల్లారెడ్డి, ప్రిన్సిపల్ సతీష్‌బాబు, హెచ్ఓడి విజయభాస్కర్, అమరన్నాథరెడ్డి అభినందించారు.

విద్యా కానుక పంపిణీకి పకడ్బందీగా ఏర్పాట్లు



సీఆర్‌పీలకు సూచనిస్తున్న జేవీకే ప్రత్యేక అధికారి వెంకట క్రిష్టారెడ్డి

పెద్దతిప్పసముద్రం/ ములకలచెరువు : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వనరులు కల్పించడంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీకి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా జేవీకే-4 ప్రత్యేక అధికారి వెంకట క్రిష్టారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా ఉండే తెలుగు ఉన్నత పాఠశాలను, అలాగే మొలకలచెరువలోని ఉన్నత పాఠశాలను పరిశీలించారు. విద్యా దీవెన కిట్ల వస్తువులను నిల్వ చేయడానికి మండల విద్యాశాఖ అధికారులు గుర్తించిన నిల్వ కేంద్రాలు భద్రతా పరంగా సురక్షితమా, వర్షాకాలంలో వస్తువులు తడిసే అవకాశం ఉందా అని క్షుణంగా పరిశీలించారు. అనంతరం కిట్ల నిల్వ, పంపిణీ విధానం, నమోదు చేయాల్సిన అంశాలపై సీఆర్‌పీలకు అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎంఈఓ నారాయణ, హెచ్ఎం శంకరయ్య ఉన్నారు.

సరిపోయేలా బూట్ల కొలతలు

బి.కొత్తకోట/ తంబళ్లపల్లె : వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల పాదాలకు సరిపోయేలా బూట్లను పంపిణీ చేయడం జరుగుతుందని జగనన్న విద్యా కానుక పరిశీలకులు ఎం.వెంకటకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన బి.కొత్తకోట, తంబళ్లపల్లెలో జగనన్న విద్యా కానుకను భద్రపరిచే గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని గోదాములను పరిశీలించి ఎంఈవోలకు సూచనలు చేయడం జరిగిందని చెప్పారు. ఎంఈవో రెడ్డిశేఖర్, హెచ్ఎం అంజద్‌అలీఖాన్, జిల్లా సెక్టోరియల్ అధికారులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి జేవీకే కిట్

పెద్దమండ్యం: ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ప్రతి విద్యార్థికి జగనన్న విద్యాకానుక కిట్‌ను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు జేవీకే జిల్లా పరిశీలకుడు వెంకటక్రిష్టారెడ్డి అన్నారు. స్థానిక మోడల్ పాఠశాలలో జేవీకే కిట్‌లను నిలువ చేసేందుకు ఉన్న వసతులను మంగళవారం ఆయన పరిశీలించారు. మండలలోని 62 పాఠశాలల్లో ఉన్న 4600 మంది విద్యార్థులకు కిట్‌లను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ మనోహర, ప్రిన్సిపల్ రామాంజులు నాయక్, ఉపాధ్యాయులు హసన్, సీవీ రమణ, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు, అప్‌డేట్ తప్పనిసరి

మదనపల్లె : అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఆధార్ ప్రక్రియ చేపట్టి వందశాతం పూర్తిచేసేలా చూడాలని, 15 ఏళ్ల లోపు పిల్లలకు ఆధార్ అప్‌డేట్ చేయించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ తాజ్‌మస్రూర్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామసచివాలయ అడ్మిన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మండలంలో 537 మంది చిన్నారులకు సంబంధించి ఆధార్ నమోదు జరగలేదని, దీనిపై ప్రతిఒక్కరూ దృష్టి పెట్టాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి చిన్నారుల వివరాలు సేకరించి, వారి బర్త్ సర్టిఫికేట్లు ఆధారంగా ఆధార్ నమోదు చేయించాలన్నారు. బర్త్ సర్టిఫికేట్లు లేని వారికి సంబంధించి పూర్తి వివరాలతో వస్తే ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో ఈవోఆర్డీ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం: ప్రతి చిన్నారి (0–6 ఏళ్ల మధ్య వయసు)ఆధార్ కార్డు అప్‌డేషన్ చేస్తేనే అంగన్‌వాడీలకు మంజూరయ్యే పథకాలకు అర్హులతారని ఐసీడీఎస్ సీడీపీవో భాగ్యమ్మ అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని 74 అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలతో సమీక్షించారు. సీడీపీఓ మాట్లాడుతూ ప్రధానంగా చిన్నారుల జనన ధ్రువీకరణ పత్రాలు లేని వారు కూడా నెలాఖరులోగా వంద శాతం ఆధార్ అప్‌డేట్ చేసేలా అవగాహన కల్పించాలన్నారు.

సచివాలయ సిబ్బందితో డీఎల్‌డీఓ సమీక్ష

పెద్దతిప్పసముద్రం: మండలంలోని సచివాలయాల్లో పని చేసే వెల్ఫేర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలతో డివిజనల్ అభివృద్ధి అధికారి (డీఎల్‌డీవో) లక్ష్మీపతి మంగళవారం సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలు, సంక్షేమ హాస్టళ్ళకు సంభంధించి ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే సంక్షేమ పథకాలు, చిన్నారులు, విద్యార్థులు లబ్ధి పొందే విధానంపై అవగాహన కల్పించారు. సదరు పాఠశాలలను నిత్యం తనిఖీ చేసి మౌలిక వసతులు ఆరా తీసి సదరు పథకాలకు సంబంధించిన ప్రభుత్వ యాప్‌లో అప్‌లోడ్ చేసే విధానాన్ని క్షుణంగా వివరించారు. అనంతరం ఆయన అంకిరెడ్డిపల్ళి సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.

పెరటి కోళ్ల పెంపకంతో ఉపాధి

పెద్దమండ్యం : పెరటి కోళ్ల పెంపకంతో గ్రామీణ ప్రాంతాలలో యువతకు స్వయం ఉపాధి పొందుతారని ఎంపీడీఓ శ్రీధర్‌రావు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పెంపకం, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అంశాలపై రైతులకు ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం యూనిట్ ద్వారా యువత ఉపాధి పొందుతారని అన్నారు. 500 కోళ్లతో పెరటి కోళ్ల యూనిట్ పెట్టడానికి అవసరమైన ఖర్చు, యాజమాన్య పద్ధతులపై కేవీకే పశువైద్య శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ వివరించారు. మామిడి, చిరు ధాన్యాల సాగుపై వ్యవసాయశాఖ ఏడీ డాక్టర్ శ్రీకాంత్ రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు మాధురి, పీరుసాహెబ్, వెటర్నరీ డాక్టర్‌లు విక్రమ్‌రెడ్డి, ఉస్మాన్, సర్పంచ్ బాషా, ఎంపీటీసీ జయరాం, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

బి.కొత్తకోట : కర్ణాటకలోని రాయల్పాడు నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఈబీ సీఐ శ్రీహరిరెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలోని జంగాలపల్లెకు చెందిన శ్రీనివాసులు (32), శంకర్ (40)లు రాయల్పాడు నుంచి బైక్‌లో అక్రమంగా మద్యం తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ వై.బాబు, సిబ్బంది దాడులు చేసి నాయనబావి వద్ద పట్టుకున్నట్టు తెలిపారు. వీరినుంచి బైక్‌తోపాటు మూడు ఫుల్ బాటిళ్లు, ఏడు క్వార్టర్ బాటిళ్లు, 16 టెట్రాప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

నాటుసారా స్వాధీనం

ములకలచెరువు : అక్రమంగా నాటుసారా విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ సీఐ మల్లిక మంగళవారం తెలిపారు. సర్కిల్ పరిధిలోని పెద్దమండ్యం మండలం ఎన్‌టిపి తండాకు చెందిన యం.బాబునాయక్ (52) నాటుసారా విక్రయిస్తుండగా దాడులు నిర్వహించినట్లు చెప్పారు. ఈ దాడులో 5 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు.

నేడు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

ములకలచెరువు : స్థానిక మండల కేంద్రంలో బుధవారం జరిగే వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ సాయిలీలా, జెడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సమక్షంలో ఆసరా కార్యక్రమంలో మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

అర్హతతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం : వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పేదరికమే అర్హత అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చింతపర్తి బీసీ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, కాలువలు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ దీపాలు, పింఛన్లు, ఇండ్లు తదితర సమస్యలను ఎమ్మెల్యే చింతల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా చైతన్యవంతులు కావాలన్నదే జగనన్న ఆశయమన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడంలో వలంటీర్లు ముఖ్య భూమిక పోషిస్తున్నారన్నారు. అన్నివర్గాల వారికి మంచి చేస్తూ వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందరి గుండెల్లో కొలువై ఉన్నాడన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాలంటీర్ల ద్వారా అధికారుల దృష్టికి తీసుకొస్తే, సమస్యను పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, నాయకులు ఓరుగంటి రమేష్, లక్ష్మీనారాయణ రెడ్డి, రామక్రిష్టారెడ్డి, వెంకట్రమణ, కిరణ్ కుమార్, మోహన్ రెడ్డి, ఫారుఖ్, చెంగల్‌రెడ్డి, మెంబర్ శీనా, రవి, కేశవరెడ్డి, నీళ్లభాస్కర్, రఘు, రాయుడు, ఆనంద, సుధాకర పాల్గొన్నారు.

మహిళా మార్ట్‌లో అమ్మకాలు పెంచాలి



బ్యాగ్‌లను అందజేస్తున్న పీడీ సత్యనారాయణ

వాల్మీకిపురం : మహిళా చేయూత మార్ట్‌లో అమ్మకాలు పెంచాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక మహిళా చేయూత మార్ట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్ట్‌లో పని చేస్తున్న సిబ్బంది అంకితభావంతో పని చేయాలని సూచించారు. అలాగే మార్ట్‌లో నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకే దొరుకుతాయన్నారు. ఆసరా డబ్బులు అందరూ ఒకేసారి కాకుండా ఒక్కో రోజు ఒక్కో సంఘం బ్యాంకులకు వెళ్లి డ్రా చేసుకోవాలన్నారు. అనంతరం మార్ట్‌లో నిత్యవసర వస్తువులను కొనుగోలు చేసిన వారి బ్యాగ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీపీఎంలు వెంకట్రమణ, రూతు, ఏపీఎం నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తా



మాట్లాడుతున్న చైర్మన్ రవి నాయక్

వాల్మీకిపురం : వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ రవి నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో పాలక మండలి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2022–23 ఆర్థిక సంవత్సరానికి గానూ 90 లక్షలు మార్కెట్ ఫీజు వసూలు లక్ష్యం కాగా 75 శాతం లక్ష్యం సాధించామన్నారు. అలాగే గుర్రంకొండ ఉప మార్కెట్ యార్డులో ఆక్రమణలు తొలగించి రైతులకు ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తున్నామన్నారు. మార్కెట్ యార్డు నందు ప్రతి నెలా 5వ తేది దాటిన తరువాత అద్దెలు ఆలస్యంగా చెల్లించిన వారి నుంచి మార్కెట్ చట్టం ప్రకారం 12శాతం వడ్డీ వసూలు చేసేందుకు కమిటీ నిర్ణయించిందన్నారు.

ఆయుర్వేద సేవలు పొందండి

కురబలకోట: కురబలకోట మండలం అంగళ్లులోని ఇందిరాపురంలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్య సేవలు పొందాలని వైద్యాధికారి తాడి పత్రి నాగజ్యోతి మంగళవారం కోరారు. బీపీ, షుగర్, మోకాళ్ల నొప్పులు, గ్యాస్ట్రిక్, రక్తహీనత, స్త్రీ వ్యాధులు, మొలలు, వ్యాధినిరోధక శక్తి, మలబద్ధకం తదితర వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

సంక్షేమ సారథికి అండగా నిలవాలి



వాల్మీకిపురం : ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ నిర్మల, గృహసారథులు



పెద్దతిప్పసముద్రం: టి.సదుం పంచాయితీలో ప్రచారం

వాల్మీకిపురం : కులమతాలు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు అందిస్తున్న సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అందరూ అండగా నిలవాలని జెడ్పీటీసీ నిర్మల అన్నారు. మంగళవారం మండలంలోని జర్రావారిపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. పేదవర్గాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, రాబోయే ఎన్నికల్లో పేదవర్గాలు జగన్‌కు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మునిభాస్కర, నాయకులు నరసింహులు, ఆనంద, రాజాబాబు, చంద్రశేఖర్, నాగార్జున, విశ్వనాథ, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్తు

పెద్దతిప్పసముద్రం : మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతిధులు సంయుక్తంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం మండలంలోని టి.సదుం, తుమ్మరకుంట, కమ్మచెరువు గ్రామాల్లోని నాయకులు పీఎస్ మధు, మంజునాథ్, రఘునాథ్ రెడ్డి, లోకేష్‌రెడ్డి, రవి, చెరువు నరసమ్మ, వెంకటసుబ్బారెడ్డి తదితరులు ఆయా గ్రామ వలంటీర్లు, గృహ సారథులతో కలసి కర పత్రాలను అందజేశారు.

పెద్దంమద్యం : జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మండలంలో ఊపందుకుంది. మండలంలోని సీ గొల్లపల్లె, బండమీదపల్లె, పాపేపల్లె, పెద్దమండ్యం గ్రామాలలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికి వెళ్లి జగనన్నే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి, ఇంటి గోడలకు స్టిక్కర్‌లను అంటించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చాను, రెడ్డెప్పరెడ్డి, సర్పంచ్‌లు బాషా, విశ్వనాథరెడ్డి, ఎంపీటీసీలు జయరాం, గీత, నాయకులు రామిరెడ్డి, గుర్రం చంద్ర, మధు పాల్గొన్నారు.

పీలేరు : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం చురుగ్గా చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఎంపీటీసీ నరసింహారెడ్డి, ఎస్‌ఎల్‌వి. సంజీవయ్య, మల్లికార్జునరెడ్డి, నరేష్, శివ పాల్గొన్నారు.

కలికిరి : మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కలికిరి పట్టణ పరిధిలోని ఇందిరమ్మ కాలని, కలికిరిరెడ్డివారిపల్లి, గుట్టపాళెం, గుండ్లూరు, అద్దవారిపల్లి, రంగనాథపురం, చీకటిపల్లి, మహల్, టి.సంద్రావారిపల్లి, మునెళ్ళపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల సంతృప్తి స్థాయిని నమోదు చేసుకున్నారు. మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి, రెడ్డెప్ప, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, గంగయ్య, మండల కో–ఆప్షన్ సభ్యుడు రిజ్వానుల్లా, ఎస్టీడి హరి పాల్గొన్నారు.

నిమ్మనపల్లె : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ప్రజామద్దతు పెరిగి జగనన్నే మా భవిష్యత్తు ప్రజల నినాదంగా మారిందని మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి గారబురుజు రమణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముస్టూరు పంచాయతీ చల్లావారిపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి సర్పంచ్ చెంద్రాయుడు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉపసర్పంచ్ మహ్మద్, ఆకుల శ్యాంప్రసాద్, సీవీ.రమణారెడ్డి, నారాయణ, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండ: అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇస్తున్నామని మాజీ ఎంపీపీ జమీర్‌ఆలీఖాన్ అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన గుర్రంకొండలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గృహసారథులు, సచివాలయల కన్వీనర్లతో కలసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మైమున్నిసా, కొండేటి సుమలత, ఎంపీటీసీ ఖదీర్, హౌస్‌ఫెడ్ డైరెక్టర్ రామిరెడ్డి, నూర్, వార్డు సభ్యులు ఇర్షాద్, పాల్గొన్నారు.

తంబళ్లపల్లె: వైఎస్సార్‌సీపీ చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో గడపగడపకు వెళ్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. మంగళవారం కన్నెమడుగు పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు మహేష్, మల్లయ్యకొండ చైర్మన్ కెఆర్ మల్లిరెడ్డి, నాయకులు రామశంకర్‌రెడ్డి, మద్దిరెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

కలకడ : మండలంలోని కోన, ఎనుగొండపాళ్యం, కదిరాయచెర్వు, బాలయ్యగారిపల్లె, కలకడ, కె.బాటవారిపల్లె, ముడియంవారిపల్లె తదితర పంచాయతీలలో సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులతో కలిసి ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీలు జల్లా క్రిష్ణకుమారి, ఈశ్వరనాయుడు కోన సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డి జగనన్నే మా భవిషత్– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు.